మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# నేడు జడ్చర్లకు మంత్రుల రాక



## రూ.118 కోట్లతో బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 14 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గానికి రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి జూపల్లి కృష్ణారావు రానున్నారు. నియోజకవర్గంలో వివిధ మండలాలలోని రూ. 118 కోట్లతో వేస్తున్న నూతన రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాల్లో సోమవారం పాల్గొననున్నారు. బాలానగర్, నవాబ్‌పేట, రాజాపూర్, మిడ్జిల్ మండలాలల్లో నూతనంగా వేస్తున్న బిటి రోడ్ల శంకుస్థాపనకు మంత్రులతో పాటు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరు కానున్నారు. అనంతరం జడ్చర్లలోని ప్రేమ్‌రంగా గార్డెన్‌లో మధ్యాహ్నం ఒంటిగంటకు మీడియా సమావేశంలో మాట్లాడనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జడ్చర్లలో అధికారికంగా నిర్వహించనున్న కార్యక్రమం కావడంతో పార్టీ శ్రేణులు ఈమేకుఏర్పాట్లు చేశాయి. బాలానగర్ నుండి గంగాపూర్ బిటి రోడ్డు, రంగారెడ్డిగూడ నుండి రాజాపూర్ బిటి రోడ్డు, నవాబ్‌పేట నుండి తిరుమలపూర్ వరకు బిటి రోడ్డు, రెడ్డిగూడ నుండి మిడ్జిల్ వరకు బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు.



మహబూబ్‌నగర్‌లో జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న ఎంపి డికె అరుణ

# కన్నుల పండువగా జగన్నాథ రథయాత్ర

- పాలమూరులో మార్మోగిన హరేకృష్ణ నామస్మరణ
- జగన్నాథ రథయాత్ర ప్రారంభించిన ఎంపి డికె అరుణ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 14 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా సాగింది. మహబూబ్‌నగర్ టీటీడీ కళ్యాణ మండపంలో ఘనంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపి డికె అరుణ స్వామివారికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని ఎంపి డికె అరుణమ్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తుల ఆటల పాటలు, చిడతల భజన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జై జగన్నాథ మహారాజ్ నామస్మరణలతో మార్మోగిన టీటీడీ కళ్యాణ మండపం పరిసర ప్రాంతాలు మార్మోగాయి.




పూజ నిర్వహిస్తున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్, చైర్మన్ ఆనంద్‌గౌడ్

**పాల్గొన్న ప్రముఖులు..**

జగన్నాథ రథయాత్రలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రలో పాల్గొన్నారు.

## సదువుకోవాలన్నా..

# సారోళ్లు లేకపాయే..

**160మంది విద్యార్థులు.. ఒక్కరే టీచర్!**

- చదువులు ముందుకు సాగేదెలా..
- బదిలీలో వెళ్లిన ఆరుగురు ఉపాధ్యాయులు
- ఆందోళన చెందుతున్న విద్యార్థులు,తల్లిదండ్రులు
- ఉంద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పరిస్థితి
- ఉపాధ్యాయులను కేటాయించాలంటూ విజ్ఞప్తి



ఉపాధ్యాయులు లేకపోవడంతో ఖాళీగా కూర్చున్న విద్యార్థులు

**చిన్నచింతకుంట,జులై 14, ప్రభాతవార్త :** 160మంది విద్యార్థులున్నా..ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు అమ్మ ఆదర్శ పాఠశాలు, ఉపాధ్యాయల నియామకాలు తదితర కార్యక్రమాలతో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నా క్షేత్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యా గ్రామీణ విద్యార్థులకు అందకుండా పోయే ప్రమాదం ఉన్నది. మహబూబ్‌నగర్ జిల్లా సీసీకుంట మండలం ఉంద్యాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 160మంది విద్యార్థులుండా కేవలం ఒక్క ఉపాధ్యాయుడే ఉండడం గమనార్హం. అయితే ఇటీవల జరిగిన బదిలీల్లో ఆరుగురు ఉపాధ్యాయులు ఇదే పాఠశాల నుంచి బదిలీ కావడంతో విద్యార్థులు ఆందోళన పడ్డారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతున్నారు.



రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకులు చెబుతున్న క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల కొరత కారణంగా చదువులకు పేద, మధ్య తరగతి విద్యార్థులు దూరమవుతున్నారు. మండలంలోని నంద్యాల గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో 160 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి విద్యాబోధన అందించేందుకు ఉపాధ్యాయులు రాకపోవడంతో విద్యార్థులు మనోవేదనకు గురవుతూ చదువులు ముందుకు సాగేనా అంటూ తల్లిదండ్రుల వద్ద బాధను వెళ్లగక్కుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే సొంత మండలంలో ఉపాధ్యాయుల కొరత కారణంగా సర్కారు చదువుకు బదులు బలహీన వర్గాల విద్యార్థులు దూరమవుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాలలో 160 మంది విద్యార్థులకు గాను ఒకే ఒక్కరు జిహెచ్‌ఎం రవిపాల్ విద్యాబోధన అందిస్తున్నారు. ఈయన గతనెల 15న జిహెచ్‌ఎంగా బాధ్యతలను తీసుకున్నారు. 25న రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయుల బదిలీలను చేపట్టడంతో పాఠశాలలోని ఆరుగురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఉపాధ్యాయులు రాకపోవడంతో చదువుల్లో వెనుకబడుతున్నామని విద్యార్థులు బాధను వెళ్లగక్కుతున్నారు. గత విద్యా సంవత్సరం ఒక జిహెచ్‌ఎం ఎనిమిది మంది ఉపాధ్యాయులు విద్యబోధన చేయాల్సి ఉండగా జిహెచ్‌ఎం పోస్టు ఖాళీగ ఉన్న ఆరుగురు ఉపాధ్యాయులచే ఆరు తరగతులకు విద్యాబోధన అందించారు. కానీ అన్ని -మిగతా3లో..

### ఉపాధ్యాయులు వచ్చేలా చూడాలి



మా పాఠశాలకు ఉపాధ్యాయులు వచ్చేలా చూడాలని మా ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కోరుతున్నాం. ఉపాధ్యాయులు లేకపోవడంతో చదువుల్లో వెనక పడుతున్నాము. నెల రోజులుగా చదువులు చెప్పేవాళ్లు లేక మనవేదనకు గురవుతున్నాము.

– ప్రణీత , 9వ తరగతి

### పాఠాలు చెప్పేవారు లేరు..



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు రాకపోవడంతో పాఠాలు చెప్పేవారు లేక మా పిల్లలు స్కూలకు వెళ్లమని చెబుతున్నారు. మా ఇద్దరు పిల్లలు 10,6వ తరగతి చదువుతున్నారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు లేక చదువుకు దూరం అవుతున్నామని బాధపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉపాధ్యాయులను పాఠశాలకు వచ్చేలా చూడాలని కోరుతున్నాం.

– బి.పరశురాం, విద్యార్థి తండ్రి

### విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తాం



మారుమూల గ్రామమైన మా గ్రామంపై పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా చదువులు ముందుకు సాగడం లేదు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు వ్యవసాయ పనుల్లోకి వెళ్తున్నారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థులు సర్కారు చదువులకు దూరమవుతున్నారు. వెంటనే పాఠశాలలో ఉపాధ్యాయులు వచ్చేలా చూడాలని లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తాం.

– మెకానిక్ రాజు, ఉంద్యాల గ్రామస్తుడు

### ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం



పాఠశాలలోఉపాధ్యాయుల కొరత కారణంగా చదువులు ముందుకు సాగడం లేదన్న విషయాన్ని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. బదిలీలో ఆరుగురు ఉపాధ్యాయులు వెళ్లడంతో నేను మాత్రమే సామాన్య శాస్త్రాన్ని బోధిస్తున్నాను. నేను ఈనెల చివరిలో పదవీ విరమణ చేస్తున్నాను.120 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు లేక చదువుల్లో వెనుకబడుతున్నారు. విషయాన్ని అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది.

– రవిపాల్, జిహెచ్‌ఎం ఉంద్యాల,జడ్పీహెచ్‌ఎస్

## కొత్త చట్టాలు..

# ఇవీ మార్పులు..




- లైంగికదాడి కేసుల్లో జీవిత ఖైదు
- మైనర్‌పై అత్యాచారానికి పాల్పడితే మరణ శిక్ష
- జీరో ఎఫ్ఐఆర్‌కు ప్రాధాన్యం
- సాంకేతికత వినయోగంతో కేసుల సత్వర పరిష్కారం
- కొత్త చట్టాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలో 34కేసులు నమోదు

*కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కొత్త చట్టాలకు సంబంధించి బిల్లు ప్రవేశపెట్టగా ఆమోదం తెలుపడంతో జూలై1 నుంచి మూడు కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయి. వలస చట్టాల నుంచి విముక్తి కల్పిస్తూ డిజిటలైజేషన్,టెక్నాలజీ వాడకాన్ని కొత్త చట్టంలో వినియోగించే అవకాశం లభించడంతో కేసుల సత్వత పరిష్కారం జరగనున్నది. మహిళలపై అత్యాచార కేసులకు సంబంధించి కఠిన శిక్షలు విధించనుండగా మైనర్‌పై అత్యాచార కేసులో జీవిత జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నది. ఇల్లా కొత్త చట్టాలకు సంబంధించి ఇప్పటికే మహబూబ్‌నగర్ జిల్లాలో 34కేసులే నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు.*

*- మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 14, ప్రభాతవార్త*

బ్రిటీష్ కాలంలో రూపొందించిన ప్రస్తుతం చట్టాలు కాలం చెల్లినవని, సమకాలీన అవసరాలకు అనుగుణంగా లేవని తరుచూ పలు విమర్శలు వినిపిస్తూ ఉండడంతో భారత ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా హోంశాఖ మంత్రి అమిత్‌షా మూడు సంచలనాత్మక బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టాడు. కొత్త బిల్లులు భారత న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య బిల్లులు జూలై1 2024 నుంచి అమలులోకి వచ్చాయి. ఇవి ఇంతకముందున్న ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్‌పీ),ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో వీటిని తీసుకొచ్చారు. తొలుత 2023 ఆగస్టులో వీటికి సంబంధించి బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు. కొంత చర్చ తర్వాత మార్పులు, చేర్పులు అనంతరం బిల్లులు చట్టరూపం దాల్చాయి.

**సాంకేతిక వినియోగం..**

పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా



**అవగాహన కల్పిస్తున్నాం..**

కొత్త చట్టాల ప్రకారం జిల్లాలో ఇప్పటికీ 34కేసులు నమోదు చేశాం. కొత్త చట్టాల ద్వారా ఎస్పీలకు స్పెషల్ మెజిస్ట్రేట్ అధికారులు రానున్నాయి. విడుతల వారీగా ఏఎస్పీలు, డీఎస్పీల,సీఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ల, కానిస్టేబుళ్లకు శిక్షణ ఇచ్చాం. సాంకేతికత వినయోగం వల్ల తప్పుడు సమాచారం ఇచ్చే అవకాశం ఉండదు. కేసుల పరిష్కారం త్వరగా జరుగుతుంది. ఆడియో,వీడియో స్టేట్‌మెంట్లు ముందుగానే అందజేస్తాం.

– జానకీ ధరావత్, ఎస్పీ, మహబూబ్‌నగర్

**జీరో ఎఫ్ఐఆర్ అంటే..**

కొత్త చట్టాల ప్రకారం పోలీస్ స్టేషన్ వెళ్లవలసిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉన్నది. ఏదైనా ఘటనకు సంబంధించి సమాచారం పోలీస్ స్టేషన్‌లో అయినా ఆన్‌లైన్ చేరవేయవచ్చు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఏ వ్యక్తి అయిన పోలీస్ స్టేషన్‌లో పరిధితో సంబంధం లేకుండా ఏ పోలీస్ స్టేషన్‌లో అయినా ఫిర్యాదు చేయవచ్చు, బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ రాపీలు ఉచితంగా పొంద వచ్చు. వీటితోపాటు చార్జిషీటు, స్టేట్‌మెంట్లు,ఇతర డాక్యుమెంట్లు 14రోజుల్లోగా పొందవచ్చు. అరెస్టు సందర్భాల్లో బాధితుడు లేదా నిందితుడు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులకు తెలియజేశే హక్కు ఉంటుంది. అరెస్టుకు సంబంధించిన వివిరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌తోపాటు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో బహిరంగ ప్రదర్శన చేస్తారు.

- మిగతా 3లో..

# అలంపూర్ అభివృద్ధిపై ఫోకస్

- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు దృష్టి
- నియోజకవర్గ ప్రజలకు కర్నూల్‌లోనూ ఆరోగ్య శ్రీ వైద్య సేవలు అందించాలని సీఎంకు వినతి
- పలు అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరిన నేతలు




సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అంజేస్తున్న ఎమ్మెల్సీ చల్లా ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల, జులై 14 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధిపై మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ద ృష్టి సారించారు. అభివ ృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలు శాఖల ముఖ్య కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్లారు. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పలు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈనెల 8న ఎమ్మెల్సీ చల్లా హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు, కర్నూల్ పట్టణంలోని ఆసుపత్రులలో ఉచితంగా ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. పెండింగులో ఉన్న 3రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టాలని, నెట్టెంపాడు ప్రాజెక్టు కింద పెండింగులో ఉన్న పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని 32వేల ఎకరాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అంద జేశారు. రాయిచూరు నుండి ఐజ శాంతినగర్, అలంపూర్ చౌరస్తా, నందికోట్కూర్, శ్రీశైలం అంతరాష్ట్ర హైవే నాలుగు లైన్ల రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే విజయుడు ఈనెల 9న ఉమ్మడి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నియోజకవర్గంలో రైతులకు ప్రధానమైన సాగునీటి ప్రాజెక్ట ఆర్డీఎస్ కెనాల్‌కు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద 3 మల్లమ్మ కుంట, జులకల్, వల్లూర్ రిజర్వాయర్లను పూర్తి చేసి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని కోరారు. నెట్టెంపాడు ప్రాజెక్టు లిఫ్ట్ ద్వారా ఐజ, ఇటిక్యాల, మానవపాడు, 3 మండలాలలో 32 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఇందులో 99,100వ ప్యాకెజి కింద పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ఆర్డీఎస్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ 12 నుండి 24 వరకు సాగునీరు పూర్తిస్థాయిలో అందించుటకు చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుండి ఆర్డీఎస్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ 12 వరకు లింకు ఛానల్ ద్వారా కర్ణాటక నుండి సకాలంలో సాగునీరు అందించవచ్చని పేర్కొన్నారు. అదే విధంగా అలంపూర్ చౌరస్తాలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభించిన పూర్తిస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందడం లేదని డాక్టర్లు, సిబ్బంది పోస్టులు మంజూరు చేసి భర్తీ చేయాలని, అలాగే కర్నూలు పట్టణంలోని ఆసుపత్రులలో అలంపూర్ గద్వాల నియోజకవర్గ ప్రజలకు జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్యశ్రీ సేవలు అందించేలా చూడాలన్నారు. అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. గురుకులాలకు కొత్త భవనాలు నిర్మించాలని సీఎంకు ఎమ్మెల్యే వినతిపత్రం సమర్పించారు. జులై 2న ఎమ్మెల్యే విజయుడు అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టి హైదరాబాదులోని సచివాలయంలో టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్‌ను కలిసి అలంపూర్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన అలంపూర్ జోగులాంబ అమ్మవారిని ఎంతో మంది భక్తులు దర్శించుకుంటారని వచ్చే భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని ప్రసాద్ స్కీం కింద నిర్మిస్తున్న భవనాలను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వినతిపత్రం ఇచ్చారు. మార్కెట్ యార్డులో తాత్కాలికంగా ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారని, శాశ్వత భవనాన్ని నిర్మించాలని ఉద్యోగులను భర్తీ చేయాలని వినతిపత్రం ఇచ్చారు. అలాగే అల్లంపూర్ నియోజకవర్గంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలు మానవపాడు, అలంపూర్, మండలాల పాఠశాలలకు సొంత భవనాలు లేక గద్వాల నియోజకవర్గంలో కొనసాగుతున్నాయని ఐజ మండలానికి చెందిన బాలుర గురుకుల పాఠశాల ఎర్రవల్లిలో కొనసాగుతుందని అందుకు 3 మండలాలకు గురుకులాలల సొంత భవనాలు నిర్మించాలని ఆ శాఖ కార్యదర్శి కార్యాలయంలో ఎమ్మెల్యే వినతిపత్రం ఇచ్చారు.



సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే శ్రీహరి

## ప్రజాభవన్‌లో బోనం ఎత్తిన

# మక్తల్ ఎమ్మెల్యే సతీమణి

**మక్తల్ టౌన్,జులై 14 ప్రభాతవార్త :** హైదరాబాద్ ప్రజాభవన్‌లో డిప్యూటి సీఎం మల్లు భట్టివిక్రమార్క అధికారిక నివాసంలో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, శాసన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే సతీమణి

## క్రీడారంగంలో రాణించాలి

**యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి**

**మహబూబ్‌నగర్‌లో తైక్వాండో క్యాంపును ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్**



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 14 ప్రభాతవార్త :** యువత, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. మహబూ బ్‌నగర్‌లో జిల్లా తైక్వాండో క్యాంప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత యువత క్రీడారంగంపై ఆసక్తి చూపాలని ఆకాంక్షించారు. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. కార్యక్ర మంలో తైక్వాండో జిల్లా అధ్యక్షులు సాయిలు, సెక్రెటరీ సురెందర్, ట్రెసరర్ ప్రవీణ్, శిక్షార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీఎస్సీ వాయిదా వేయండి

**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్**



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరువల్ల నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సర్కారు ఉద్యోగుల భర్తీ హర్షణీయనమైన నిరుద్యోగుల డిమాండ్లు విజ్ఞప్తులు పరిగణనలోకి తీసుకుని సానుకూలంగా స్పందించి డీఎస్సీని వాయిదా వేయాలని బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల భర్తీ విషయంలో తీసుకుంటున్న విషయంలో స్వాగతిస్తూ ప్రిపరేషన్ విషయంలో సమయం లేనందున, పరీక్షలకు పరీక్షలకు మధ్య ఎక్కువ సమయం లేనందున, టీచర్ ఉద్యోగులకు సంబంధించి సిలబస్ బాగా పెరిగినందున వాయిదా వేయలని ఆయన కోరారు. పదేళ్లపాటు ఉద్యోగాల కోసం వేచి ఉండడంతో నిరుద్యోగ యువతలో ఆత్రుత ఆందోళన పెరిగాయి. వరుస పరీక్షల నిర్వహణ షెడ్యూలు ఇప్పటికే ప్రకటించిన పోటీ పరీక్షలపై నిర్ణయించుకోలేని స్థితిలో నిరుద్యోగులు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఆలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని సూచించారు.

## భారీగా రేషన్‌బియ్యం తరలింపు

**పట్టించుకోని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు**

**ఉప్పునుంతల,జులై 14 ప్రభాతవార్త :** మండలంలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారికి తూర్పు గ్రామాల నుంచి భారీగా రేషన్‌బియ్యం దందా కొనసాగుతున్నప్పటికీ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నాయి. మండలానికి తూర్పు గ్రామాలైన పెనిమిళ్ళ, పిరట్వాన్‌పల్లి, గువ్వలోనిపల్లి, లత్తిపూర్, ఈరట్వాన్‌పల్లి, అయ్యవారిపల్లి తదితర గ్రామాల్లో నుంచి భారీగా రేషన్‌బియ్యం తరలిస్తున్నారు. కేంద్ర బిందువు అయిన పెనిమిళ్ళ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి లారీలో కొద్ది రేషన్‌బియ్యం అక్రమ వ్యాపారం కొనసాగుతున్నట్లు నివారించాల్సిన అధికారులకు తెలిసినప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదని పలు అనుమానాలకు తావిస్తున్నాయి. గతంలో పెనిమిళ్ళ గ్రామంలో అక్రమ రేషన్ దందా కొనసాగుతుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో పాటు నివారించాల్సిన అధికారులకు తెలియజేసినప్పటికీ నివారించే చర్యలు చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని అక్రమ రేషన్ బియ్యం తరలింపుపై నిఘా ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## ఘనంగా ఎంపి మల్లురవి జన్మదిన వేడుకలు




**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 14 ప్రభాతవార్త :** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి జన్మదిన వేడుకలను ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పిలిస్తే పలికే నాయకుడు మల్లురవిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం పని చేస్తూ పార్టీ బలోపేతం ఎంతో పాటుపడుతున్నారని అన్నారు. సీనియర్ నేతగా గుర్తింపు పొంది ఎంతో మంది యువ నాయకులకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. మల్లురవి భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డిసిసి మీడియాసెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు బెక్కరి అనిత, లింగంనాయక్, అజ్మత్ అలీ, ఆవేజ్ అహ్మద్, నాగరాజు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి చెరుకు రైతు సంఘం అమరచింత జోనల్ నూతన కమిటీ ఎన్నిక

**అమరచింత జులై 14 ప్రభాతవార్త :** కృష్ణవేణి చెరుకు రైతు సంఘం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాఅధ్యక్షులు,కేరాజన్న సమక్షంలో అమరచింత పట్టణంలో డిఎంఆర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన చెరుకు రైతుల సమావేశంలో కృష్ణవేణి చెరుకు రైతు సంఘం అమరచింత జోనల్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కే రాజన్న ప్రకటించారు. కృష్ణవేణి చెరుకు రైతు సంఘం అమరచింత జోనల్ కమిటీ అధ్యక్షులుగా రాజేందర్ గౌడ్ అమరచింత ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి మూలమల్ల, శ్రీకాంత్ చంద్రగట్టు, ప్రధాన కార్యదర్శి, కే శ్రీనివాసులు ధర్మాపురం సహాయ కార్యదర్శిలు కృపారెడ్డి పామిరెడ్డి పల్లె, దోమ శ్రీకాంత్ మస్తిపురం కోశాధికారి తిరుపతి రెడ్డి చిన్న కడుమూర్, సలహాదారులు టి స్వామి, కృష్ణయ్య గౌడ్ వీరితోపాటు పదిమంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## ఆత్మకూరులో టాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా



**ఆత్మకూర్ జులై 14 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో వర్షాకాలంలోనూ భూగర్భ జలమట్టాలు పెరగకపోవడంతో మంచినీటి సరఫరాలను ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. తప్పని నీటి తిప్పలు అనే శీర్షకన వార్తలో ప్రచురితం కావడంతో మున్సిపల్ అధికారులు స్పందించి మంచినీటిని టాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ముందుకు రావడం విశేషం పట్టణంలోని సంజయ్ నగర్ వాల్మీకి నగర్‌లో మంచినీటి సరఫరాలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామంటూ ఆయా కాలనీలో ప్రజలు మున్సిపల్ అధికారులకు మొర పెట్టుకోవడంతో ఎట్టకేలకు స్పందించిన అధికారులు ఆదివారం రోజు మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఎంపి డాక్టర్ మల్లురవి జన్మదిన వేడుకలు..!!



**భూత్పూర్,జూలై 14,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లురవి 74వ జన్మదిన వేడుకల్ని మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్, జిల్లా నాయకుడు బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,బజార్ పరుశురాం, గడ్డం శ్రీవాసులు, జగన్, మునిస్వామి,నర్సింహులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

# మత్స్య సంపదపై తెనుగు,ముత్తరాసి,బెస్తలకు హక్కులు కల్పించాలి..!!

**- ముత్తరాసి,ముదిరాజ్ మహాసభ సభ్యుల డిమాండ్, పోస్టర్ల విడుదల..**



భూత్పూర్‌లో పోస్టర్లను విడుదల చేస్తున్న ముదిరాజ్ మహాసభ సభ్యులు,మత్స్యకారులు

**భూత్పూర్,జూలై 14,ప్రభాతవార్త :** చెరువులు, కుంటలు,కాల్వలలో ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదపై తెనుగు,ముత్తరాసి, ముదిరాజ్,బెస్తలకే సర్వహక్కులు కల్పించాలని ముదిరాజ్ మహాసభ సభ్యులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెర్వులు, కుంటలలో చేపపిల్లల్ని ఉచితంగా పంపిణీ చేయడంతో వాటిపై జీవించే మత్స్యకారుల కుటుంబాలు చేపపిల్లల్ని అమ్ము కునేందుకు వీలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివారం భూత్పూర్‌లోని మునిరంగస్వామి ఆలయ ఆవరణలో ముదిరాజ్,తెనుగు, ముత్త రాసి,బెస్త ముదిరాజ్ మహాసభ సభ్యులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు డిమాండ్లతో కూడిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికై ఏర్పాటు చేసిన తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డుకు చైర్మన్‌గా ముదిరాజ్‌ను మాత్రమే నియమించాలని, యాభై ఏళ్లకు పైబడిన మత్స్యకారులకు ఆసరా పెన్షన్ ఇవ్వాలని,ముదిరాజ్ పిల్లల కోసం ప్రత్యేకంగా గురుకుల పాఠశాలనేర్పాటు చేయాలని,హైదరాబాద్‌లోని కోకాపేటలో ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాన పనులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రు.10కోట్లు మంజూరు చేయాలని,ముదిరాజ్‌లకు చట్టసభల్లో ప్రాధినిత్యం కోసం శాసనమండలిలో మూడు స్థానాలు,ఒక రాజ్యసభ స్థానాలు కేటాయించాలని,ప్రభుత్వ జీఓలు 98,74,4,6లను అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ సభ్యులు,మత్స్యకారులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె బోయిన అశోక్ ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య,రాష్ట్ర యువత అధ్యక్షుడు పండుగ బాలుతో పాటు భూత్పూర్ ముదిరాజ్ సంఘం సభ్యులు గొడుగు వెంకటరాజు,మేకల సత్యనారాయణ,జైదు శ్రీనివాసులు,పులగుర్ల మల్లేష్,పులగుర్ల వెంకటయ్య,పులగుర్ల చంద్రమౌళి,ఎర్రబాలప్ప,బోల వెంకట్రాములు,ఎంకంపల్లి మల్లేష్,పట్నం శ్రీశైలం,అనుప రామాంజనేయులు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మల్లురవి

**ఘనంగా మల్లురవి జన్మదిన వేడుకలు.. ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు పండ్ల పంపిణీ**



మల్లురవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**బిజినేపల్లి,జులై 14 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. మల్లురవి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో మల్లురవి 75వ జన్మదిన వేడుకలను ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ప్రజాసేవలో అలుపెరగని నాయకుడిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి మల్లురవి అన్నారు. బిజినపల్లి మండలంలో నవోదయ పాఠశాల తీసుకువచ్చి ఉమ్మడి జిల్లాలోని ఏదింటి విద్యార్థుల జీవితాల్లో బంగారు బాటలు వేసిన వ్యక్తిగా కొనియాడారు. ఎంపి పదవికే వన్నె తెచ్చేలా మల్లురవి నిత్యం పేదల వర్గాల సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారంలో ముందుంటారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, మాజీ ఎంపిపి రాములు, మాజీ సర్పంచ్‌లు అమృత్‌రెడ్డి, గంగనమోని తిరుపతయ్య, దేవరకొండ రామచందర్, బాల్‌రాజ్, నాయకులు ముక్తార్, రామకృష్ణ, నగేష్, మహేందర్, మల్లేష్, ఖలీల్, అప్జల్, ఈశ్వర్, నిరంజన్‌రావు,శ్రీనివాస్ పీర్య లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్‌గౌడ్, పరశురాములు, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బాలపీర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి..!!

**-జిల్లా మత్స్య సహకారం సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని డిమాండ్..**



**భూత్పూర్,జూలై 14,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తంలో ముదిరాజ్‌లు,మత్స్యకారులకు ఇచ్చిన వాగ్దానాలు, హామీలను వెంటనే అమలు చేయాలని జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.యాభై ఏళ్లు నిండిన ప్రతి మత్స్యకారుడికి అభయహస్తం కింద ఆసరా ఫింఛన్లు మం జూరు చేయాలని, చెర్వుల్లో చేపల పెంపకం,మత్స్య సంపదపై సర్వహక్కులు ముదిరాజ్‌లు,మత్స్యకారులకు కల్పించాల ని,ప్రభుత్వం మత్స్య అభివృద్ధి బోర్డుకు చైర్మన్‌గా ముదిరాజ్‌నే నియమించాలని,చట్టసభల్లో మత్స్యకారులైన ముది రాజ్‌లకు శాసనమండలిలో మూడు,ఒక స్థానం ఎంపిగా అవకాశాలు కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ నెల 15నుంచి 20వ తేది వరకు శాసనమండలి చైర్మన్ బండ ప్రకాష్ నేతృత్వంలో అన్ని జిల్లా కలెక్టర్లు,మండల స్థాయిలో తహసిల్దార్ల కు వినతిపత్రాలను సమర్పిస్తున్నట్లు సత్యనారాయణ తెలిపారు.అన్ని డిమాండ్లతో కూడిన వాల్‌పోస్టర్లను ఆదివారం ముదిరాజ్ మహాసభ సభ్యులు,మత్స్యకారులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

# లెఫ్ట్‌ఓవర్ పోస్టులను భర్తీచేయాలని టిఎస్‌యుటిఎఫ్ డిమాండ్




మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్

**వనపర్తి టౌన్ జులై 14 ప్రభాతవార్త :** లెఫ్ట్ ఓవర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ఆఫీస్ బేర్స్ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. రవిప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్యలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నిలిచి పోయిన ఉపాధ్యా యుల పదోన్నతి, బదిలీల ప్రక్రియను పూర్తి చేయ డం ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు. ఇంకా మిగిలిపోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. అనేక పాఠశాలలో ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేసే వరకు విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని, పిఆర్సిని విడుదల చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు యం.డి.హమీద్, కార్యదర్శులు బి.వెంకటేష్, పి.శ్రీనివాస్ గౌడ్, హనమంతు, తిమ్మప్ప లక్ష్మణ్ గౌడ్, రామన్ గౌడ్, జి.మురళి ఎస్. వెంకటయ్య, ఏ వెంకటేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టైక్వాండ్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో విద్యార్థికి బంగారు పథకం



బంగారు పథకం అందుకుంటున్న విద్యార్థి

**కొత్తకోట జులై 14 ప్రభాతవార్త :** ఈనెల 12,13, 14లో హైదారాబాద్ మహానగరంలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీలు వెట్రా న్స్ ఇండియా స్పోర్ట్స్ వింగ్ తెలంగాణ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తమిళనాడు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బడిస్సా, ఉత్తర ప్రదేశ్ కి సంబం ధించిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో కొత్తకోటకు చెందిన గాడ్స్ అన్ వారియన్స్ టైక్వాం డ్ కాడమీ చెందిన మాస్టర్ అబ్దుల్ నబీ శిష్యులు పాల్గొని బంగారు పథకం సాధించాలని తెలిపారు. అండర్ 13 ఇయర్స్, 26 కేజీల విభాగంలో పోంసే ఈవెంట్లో, పాల్గొని ఎస్.కె గౌస్ పాషా బంగారు పథకం సాధించారు. పథకం సాధించిన విద్యార్థికి గ్రాండ్ మాస్టర్ జయంతి రెడ్డి చేతుల మీదుగా పథకం అందుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ అబ్దుల్ నబీ, సయ్యద్ మహమ్మద్, అజాద్, జాఫర్, సాదిక్, హరీష్ యాదవ్, పృధ్వీరాజ్, శివరాజ్, ఇంతియాజ్, అంజి, అరవింద చారి, కురుమూర్తి యాదవ్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

# సంఘ పురోభివృద్ధికి పాటుపడిన మామిళ్ళ సుదర్శన్



రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మామిళ్ల సుదర్శన్‌ను సన్మానిస్తున్న ఎస్‌టియు టీఎస్ సభ్యులు

**ఉప్పునుంతల,జులై 14 ప్రభాతవార్త :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ పురోభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి మామిళ్ళ సుదర్శన్ సేవలు అభినందనీయమని ఎస్‌టియు టిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి గత 20 సంవత్సరాలుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షునిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ సంఘ అభివృద్ధికి పాటుపడ్డ వ్యక్తిని పలువురు కొనియాడారు. గతనెల పదవి విరమణ పొందిన మామిళ్ళ సుదర్శన్‌ను రాష్ట్రస్థాయిలో ఘనంగా శాలువాలు కప్పి, పూలమాలతో సన్మానించారు. అదే విధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందగౌడ్ మాట్లాడుతూ మామిళ్ళ సుదర్శన్ సంఘ అభివృద్ధితో పటు పలు సూచనలు, సలహాలు అందిస్తూ ఆయన చేసిన సేవలు మరువలేమన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు మాడుగుల పర్వతరెడ్డి, సదానందగౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పోకల సతీష్, ఎస్‌టియు టిఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెల్లిపై అన్న అత్యాచారం.. జీరో ఎఫ్ఐఆర్ నమోదు?

**బిజినపల్లి,జులై 14 ప్రభాతవార్త:** కామాంధులకు ఉరిశిక్ష వేసినా, నిర్భయ వంటి కఠిన చట్టాలు అమలవుతున్నా అత్యాచారాలు మాత్రం ఆగడం లేదు. ఓ యువకుడు సొంత చెల్లినే చెరబట్టిన సంఘటన మారుమూల గిరిజన తండా ప్రాంతంలో చోటు చేసుకున్నట్లు తెలిసింది. రాయికొట్టే పనిలో భాగంగా రెండేళ్ల క్రితం ఓ యువకుడు గిరిజన తండాకు కర్ణాటక రాష్ట్రం నుంచి వలస వచ్చినట్లు సమాచారం. కాగా, మహబూబ్‌నగర్‌లో సొంత ఇల్లు ఉన్న యువకుడు తనకు వంట చేసేందుకు ముగ్గురు చెల్లెళ్లతో పాటు గుడిసెలో నివాసం ఉన్నట్లు గిరిజన తండావాసులు తెలిపారు. రెండు నెలల క్రితం తండా నుంచి వెళ్లిపోయిన యువకుడు 13ఏళ్ల సొంత చెల్లికి మాయమాటలు చెప్పి లోబర్చుకున్నట్లు ఆరోపణ రావడం, 15రోజుల క్రితం వనపర్తి జిల్లా బుద్దారం అటవీ ప్రాంతంలో అన్నా చెల్లెలు తిరుగుతూ కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వనపర్తి చైల్డ్ వెల్ఫేర్ అధికారుల ఫిర్యాదుతో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును పాలమూరు టుటౌన్‌కి బదిలీ చేశారు. తల్లి ఫిర్యాదుతో బిజినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు విచారణ అనంతరం పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న అదనపు కలెక్టర్



**గద్వాల ప్రతినిధి జులై 14 ప్రభాతవార్త :** ఆదశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వరి స్వామి దేవాలయాన్ని ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ ముసిన వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి సందర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు మధుసూదానాచారి రమేష్ రవి స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు .అనంతరం స్వామి వారి శేష వస్త్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ కాంతమ్మ డిఆర్‌డిఓ నర్సింగరావు , చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు .

## పేదల వైద్యుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల,జులై 14 ప్రభాతవార్త :** పేద ప్రజల వైద్యునిగా స్థానిక ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణసేవలందించడం గొప్ప విషయమని కాంగ్రెస్ నాయకులు గుదదటి బాలరాజు అన్నారు. ప్రజాప్రతినిధిగా న్ని పనులు ఉన్నప్పటికి ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకుని రావడం పట్ల ఆయన డా.చిక్కుడు వంశీకృష్ణకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నల్లమల ప్రాంత పేద ప్రజల ఆరోగ్యం కోసం సర్జికల్ క్యాంపులు నిర్వహించడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యంపై రోగులకు ఈ ప్రాంత ప్రజలకు భరోసా కల్పించిన ఘనత అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణకే దక్కిందన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి జులై 14 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన పుష్పలత భర్త భాస్కర్ కి చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సీఎం సహాయనిధి కింద 7000 రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తుల పరిశీలన వాయిదా

**ఉప్పునుంతల,జులై 14 ప్రభాతవార్త :** జీవో 317 అమలులో స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ గ్రీవెన్స్ అప్పీల్ చేసుకున్న వారి దరఖాస్తుల పరిశీలను వాయిదా వేసినట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గ్రీవెన్స్ ద్వారా స్పౌజ్, మెడికల్, మ్యూచువల్, లోకల్ క్యాడర్ తదితర కారణాల చేత స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకున్నారు. జిఓ 317 బాధితుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం నియమించిన సంగతి విదితమే. బాధతుల దరఖాస్తులను స్వీకరించిన ప్రభుత్వం వాటి పరిశీలనకు ఆయా జిల్లా కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు. అనివార్య కారణాల చేత దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని అధికారులు తెలిపారు. త్వరలోనే దరఖాస్తుల పరిశీలన తేదీని ప్రకటిస్తామని వారు వెల్లడించారు.

## స్నేహితుడి మృతి పట్ల భార్యకు ఆర్థిక సాయం అందజేత



**పెద్దమందడి జులై 14 ప్రభాతవార్త :** పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి 2009 బ్యాచ్ తోటి మిత్రులతో చదువుకున్నా పెద్దమందడి గ్రామానికి చెందిన రాఘవేందర్ గత ఆరు నెలల క్రితం అకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తమ మిత్రులు ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి తమ వంతుగా రూ.60వేలు అందజేశారు. పిల్లల చదువుల కొరకు ఉపయోగించుకోవాలని మిత్రులు సూచిస్తూ, తమ స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు భరోసా ఇస్తున్నామని తెలిపారు.

## పంచలోహ విగ్రహం చోరీ చేసిన వ్యక్తి అరెస్టు

**పంచలోహ విగ్రహ స్వాధీనం:ఎస్సై బి. నరేష్**



స్వాధీనం చేసుకున్న పంచలోహ విగ్రహం



నిందితుడు మాయని శ్రీను

**తెల్కపల్లి, జులై 14 ప్రభాతవార్త :** పంచలోహ విగ్రహం చోరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి. నరేష్ అందించిన వివరాల ప్రకారం ఈనెల 12న రాత్రి మండల పరిధిలోని చినన ముద్దనూరు గ్రామంలోని రామాలయంలో పార్వతిదేవి పంచలోహ విగ్రహం చోరీకి గురైనట్లు దేవాలయ కార్యదర్శి వేమిరెడ్డి సుందర్‌రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వెంటనే ఫిర్యాదును స్వీకరించి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టగా శనివారం రాత్రి తెల్కపల్లికి చెందిన మాయని శ్రీను కల్లు దుకాణం దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా పార్వతీదేవి పంచలోహ విగ్రహాన్ని తానే చిన్న ముద్దనూరు గ్రామంలోని రామాలయం దేవాలయంలోకి ప్రవేశించి దేవాలయంలోని బీరువాలో ఉన్న పార్వతీదేవి పంచలోహ విగ్రహాన్ని దొంగిలించి తీసుకుని వచ్చి తన ఇంట్లో దాచి పెట్టినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు ఎస్సై ఆదివారం తెలిపారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని తస్కరించిన విగ్రహాన్ని స్వాదీనపరుచుకుని నిందితుడు మాయని శ్రీనును కోర్టు ముందు హాజరు పరచగా న్యాయమూర్తి ఆదేశంపై రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బి. నరేష్ తెలిపారు.

## బీబీ ఫాతిమాను దర్శించు కోవడానికి పోటెత్తిన భక్తజనం

**పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై శ్రీకాంత్**

**కోయిల్‌కొండ, జులై 14 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన కోయిల్‌కొండలో బిబి ఫాతిమాను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు భక్తజనంతో జల్లాగట్టు మొత్తం పోటెత్తింది. హైదరాబాద్ తదితర జిల్లాల నుంచి భక్తులు వచ్చి గొర్రెపోతులు, మేకపోతులతో కందూరులు చేసి బీబీ ఫాతిమా పీరుకు నైవేద్యం సమర్పించారు. అదేవిధంగా భక్తులకు కోరిన కోరికలు తీరినవారు బీబీ ఫాతిమాకు బంగారు, వెండి వస్తువులను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మొహరం వేడుకల సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేసిన పీర్లను సవారీలతో ఊరేగింపు తీయడం జరుగుతుంది. అదేవిధంగా ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు జాఫర్, ఫజల్, రాహుప్, సోయల్, షఫీ, జుబేర్ పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కల్వకుర్తి, జులై 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో 1993-94 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని ఎంబీఎస్ కన్వెన్షన్ హాల్‌లో దాదాపు 40 మంది పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. పాఠాలు బోధించి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోలను బహుకరించారు. అప్పటి మధురస్మృతులను నెమరవేసుకొని సహపంక్తి భోజనం చేశారు. 30 సంవత్సరాల తర్వాత కలిసి చదివిన మిత్రులందరు ఒక చోట కలవడం పట్ల ఆనందం వ్యక్తపరుస్తూ ఒకరిని ఒకరు అప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడుపుతూ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

## ఎంపి మల్లురవి జన్మదిన వేడుకలు..



**రాజాపూర్, జులై 14 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి పిలిస్తే పలికే నాయకుడనీ, రాజాపూర్ మండల కాంగ్రెస్ పారీన నాయకులు బుగ్గయ్య పేర్కొన్నారు. ఎంపీ మల్లురవి జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకుని బుగ్గయ్య ఆధ్వర్యంలో రాజాపూర్ ముఖ్య కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య మాట్లాడుతూ నిరంతరం సమాజ సేవకై పరితపించే నేత మల్లురవి అని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్రంలో తనవంతు సహకారం అందించారని గుర్తు చేశారు. మల్లురవి ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి దశాబ్ద కాలంగా సేవలందిస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. పాలమూరు ఉమ్మడి జిల్లాలో నిఖార్సైన నాయకుడిగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం



**వెల్దండ, జులై 14 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వరస్వామి పద్మావతి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని పూరి బాలరాజు ఆధ్వర్యంలో అర్చకులు కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కళ్యాణోత్సవ వేడుకలకు మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, విద్యాకమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, సంఘ సేవకులు పాపిశెట్టి రాము, మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్యలు హాజరై స్వామి వార్లను దర్శించుకొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ భక్తిద్వారానే ముక్తి లభిస్తుందని, మన ప్రాంతంలో స్వామి వార్ల కళ్యాణోత్సవాన్ని నిర్వహించడంతో భక్తి భావం పెరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక ్కరు దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. పూరి ప్రకాష్, లక్ష్మి దంపతులు స్వామి వారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార యక్రమంతో పాటు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నక్కరకంటి శ్రీనివాసులు, జంగయ్యాయాదవ్ పూరి వజ్రలింగం, ఉప్పు బాలస్వామి, రాఘవేందర్, శివకుమార్, పాండు, బిక్కుమండ్ల శ్రీనివాసులు, సంతోష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపుతాం..!!

**- భూత్పూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్..**



**భూత్పూర్, జూలై14, ప్రభాతవార్త:** అసెంబ్లీ,ఎంపి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఊహించని ఫలితాలతో, ఊహించని పరిణామా లెదుర్కొందని,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తన కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిందని,ఆరు గ్యారంటీలని చెప్పి నామమాత్రంగా ఒకటి, రెండు అమలు చేసి ఇచ్చిన హామీలు నెరవేర్చామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని బీఆర్ఎస్ భూత్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు.ప్రజలు,కార్యకర్తల్లో బీఆర్ఎస్ పై,మాజీ సీఎం కేసీఆర్‌పై అభిమానం ఏమాత్రం తగ్గలేదని,ఓటర్లు తాము చేసిన తప్పిదాన్ని గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని,త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ తన సత్తా చూపుతందని పేర్కొన్నారు.ఆదివారం ఆయన 'ప్రభాతవార్త ప్రతినిధి'తో మాట్లాడుతూ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే భూత్పూర్ మున్సిపాలిటీని జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చామని పేర్కొన్నారు.మునిపాలిటీ లోని పదివార్డులలో రు.కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.కొంతమంది కాంగ్రెస్ నాయకులు చెప్పుకునేదేమి లేక ఆయా వార్డుల్లో తిరుగుతూ లేని సమస్యలు వెతుకుతున్నారని విమర్శించారు.కొత్తగా ఏర్పడిన భూత్పూర్ మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో రెండు అవార్డులు వచ్చాయని ఈ సందర్భంగా చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ పేర్కొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి పుట్‌బాల్ టోర్నమెంట్..

- చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి...
- రాష్ట్ర స్థాయిలో పోటీలో పాలమూరు విజయ కేతనం...
- తెలంగాణ రాష్ట్ర పుట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాల్గుణ



విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జులై 14 ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్న 10వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల పుట్ బాల్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాల్గుణ, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గుణ మాట్లాడుతూ క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యతనిస్తే ఉజ్వల భవిష్యత్తులు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో క్రీడాకారులకు కొదవ లేదని, ప్రభుత్వం సహకారం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడం జరుగుతుందన్నారు. అమ్మాయిలకు ప్రోత్సాహం అందిస్తున్న వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమ్మాయిలు చక్కగా ప్రతిభ కనబరిచారని, ఇక ముందు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని కోరారు.

**రాష్ట్ర స్థాయిలో పోటీలో పాలమూరు విజయ కేతనం...**

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో తెలంగాణలోని ఉమ్మడి జిల్లాలోని 9 జట్లు పాల్గొన్నాయి. ఆదివారం నిర్వహించిన ఉత్కంట పోరులో పాలమూరు జట్టు నిజామాబాద్ జట్టుపై ఒక గోల్‌తో విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో ఖమ్మం జట్టు తృతీ స్థానంలో నిలువగా నాల్గో స్థానంలో నల్గొండ జట్టు సంతృప్తి పడింది. విజేతలకు కార్మిక నేత బృంగి ఆనంద్‌కుమార్, పుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వాహకులు ఇతర అతిథులు విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు ఘనానంద్‌కుమార్, నాగేష్, కౌన్సిలర్ గోరటి శ్రీనివాస్, గిరినాయక్, రాజేందర్, విజయభాస్కర్, చందు, నవీన్‌కుమార్, పురంచంద్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ప్రవీణ్ క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## అర్హులకే పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

**రైతు భరోసా, రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పర్వతాలు

**కొల్లాపూర్, జులై 14 ప్రభాతవార్త :** కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామంలో సిపిఎం పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో రుణాలు అందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడం ద్వారా నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే రైతు రుణమాఫీ అమలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతు భరోసా పథకాన్ని ఎన్నికల్లో ఇచ్చి హామీలకు అనుగుణంగా ఎకరాకు 15 వేల రూపాయలు తక్షణమే మంజూరు చేయాలని అన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ మొదలవడంతో రైతులు పంటలకు పెట్టుబడి లేక అనేక అవస్థలు పడుతున్నారని వారన్నారు. అలాగే అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రేషన్ కార్డు లేకపోవడం వల్ల అనేక మంది పేదలు ఇబ్బందులకు గరవుతున్నారని వారన్నారు. రేషన్ కార్డు విషయంలో గత ప్రభుత్వం అవలంబించిన విధానాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. కాబట్టి తక్షణమే రేషన్ కార్డులు పంపిణీ చేయాలని వారన్నారు. అదే విధంగా అర్హులందరికి కొత్త పెన్షన్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ కోడేరు మండల కార్యదర్శినరసింహ,కొల్లాపూర్ మండలకార్యదర్శి బి.శివవర్మ, పెద్దకొలపల్లి మండల కార్యదర్శి దశరథం, మండల కమిటి సభ్యులు బాలపీరు, కిరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్,మండల నాయకులు అశోక్, సురెందర్, సత్యం, శంకర్, బాలునాయక్ పాల్గొన్నారు.

## వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలి..

**దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేపట్టాలి.. మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**



డ్రైనేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 14 ప్రభాతవార్త :** పారిశుధ్య చర్యలు ఎప్పటికప్పుడే చేపట్టాలని వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వార్డు విజిటింగ్‌లో భాగంగా ఆదివారం ఆయన 40,5 వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, తక్షణ పరిష్కారానికై అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ పట్టాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. పూల కుండీలు, పాతటైర్లు, కొబ్బరి బొండాలు, చిన్న గుంతల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంటే లార్వా అభివృద్ధి చెంది దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఎక్కడ తాగునీటి సమస్య రావద్దని అధికారులకు సూచించారు. అనంతరం భూత్పూర్ రోడ్డులో చేపట్టిన కల్వర్టు పనులను పరిశీలించారు. వేగవంతంగా నాణ్యతగా పనులు చేపట్టాలని ఆదేశించారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, కౌన్సిలర్లు నర్సింహులు, ముజిమిల్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి



పోస్టర్ విడుదల చేస్తున్న ముదిరాజ్ మహాసభ నాయకులు

**బిజినేపల్లి, జులై 14 ప్రభాతవార్త :** తెలంగాణలో అత్యంత ప్రాచీన, అధిక జనాభాగల కులమైన ముదిరాజ్‌లకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆ సంఘం నాయకులు తుమ్మల అల్లోజీ డిమాండ్ చేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ తలపెట్టిన కార్యక్రమాల పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో 2014 ఆగస్టు 18,19 తేదీలలో చేసిన సకుటుంబ సర్వే ప్రకారం తెలంగాణలో వెనుకబడిన జనాభాలో ఎక్కువ సంఖ్య కలిగిన జనాభాగా వెనుకబడిన తరగతులలో దాదాపు 10% మొత్తం జనాభాలో 13% నుండి 14% పేర్కొనబడినది అన్నారు. మా జనాభాలో మత్స్యవృత్తి, తోటల పెంపకం ఇతర వృత్తులపై కూడా జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. మిగతా వారు ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికంలో, దుర్భరమైన పరిస్థితులలో తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. సమాజంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అత్యంత తక్కువ స్థాయిలో మా ప్రాతినిధ్యం ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తున్నామన్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని 2023లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో అభయహస్తంలో సీఎం ఇచ్చిన హామీలు మా వర్గాలలో కొంత విశ్వాసాన్ని కలుగజేసినాము. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 మాసాలు పూర్తయిన సందర్భంగా మా సమస్యల పరిష్కారము కొరకై దృష్టి సారించవలసిందిగా కోరారు. తాము కోరుతున్న పై అంశాలపై ప్రభుత్వము సానుకూలంగా పరిశీలించి అందుకు తగిన చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ సోమవారం మండల తహసిల్దార్‌కు వినతి పత్రం అందించనున్నట్లు చెప్పారు. బండ ప్రకాష్ ముదిరాజ్ శాసనమండలి డిప్యూటి చైర్మన్ పిలుపు మేరకు పోస్టర్ విడుదల చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల అల్లోజీ, జిల్లా నాయకులు గంగనమోని తిరుపతయ్య, గొడుగు సహదేవుడు, సైదులు, శోభ, బాలస్వామి, ఈర్ల శ్రీకాంత్, కంపెనీల శ్రీశైలం ఆటోరవి, జాజాల అంజి, కెబి రవి, నాగరాజు, మహేష్, మాసయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

## కొత్త చట్టాలు.. ఇవీ మార్పులు..

(మొదటి పేజీ తరువాయి)

ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయగలిగే అవకాశం ఉంది. డిజిటల్ పోలీస్ సిటిజన్ సర్వీసెస్ కింద క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ ద్వారా పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసే వెసులుబాటు ఉన్నది. అత్యాచార బాధితురాలికి ఇ-వాంగ్మూలం ఇచ్చే సౌకర్యం ఉన్నది. ఆడియో,వీడియో రికార్డింగ్‌ను కోర్టులో సమర్పించే సౌకర్యం కల్పించబడింది. అదేవధంగా ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా సాక్షులు, నిందితులు,నిపుణులు బాధితులను హాజరుపర్చవచ్చు. ఘటన స్థలంలో వీడియో చిత్రీకరణ ద్వారా కీలక అంశాలను పరిగణలోకి తీసుకోవచ్చు.

**ఇవీ మార్పులు..**

- స్టేషన్ల పరిధితో సంబంధం లేకుండా ఏ స్టేషన్‌లో అయినా జీరో ఎఫ్ఐఆర్ నమోదు
- క్రిమినల్ కేసులకు సంబంధించి మొదట విచారణ జరిగిన 60రోజుల్లోపు చార్జిషీట్ దాఖలు చేయాలి
- క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45రోజుల్లో తీర్పు వెలువడాలి.
- గతంలో కంటే ఎక్కువ రోజులు పోలీస్ రిమాండ్ విధించే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. 60-90రోజుల వరకు రిమాండ్ విధించవచ్చు. కేసు విచారణకు ముందే ఇలా సుదీర్ఘ కాలం పోలీస్ రిమాండ్‌కు అవకాశం కల్పించడంపై కొందరు న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- నకిలీ నోట్ల తయారీ,నోట్ల స్మగ్లింగ్ పాల్పడుతూ ఆర్థిక స్థిరత్వానికి హాని కలిగించే కర్యకలాపాలు చేపట్టటడం ఉగ్రవాద చర్యలుగా పరిగణించి చర్యలు తీసుకుంటారు. అదేవిధంగా భారత్‌లో ప్రభుత్వం వద్ద తమ డిమాండ్లను నెరవేర్చుకోవడం కోసం ఒకరిని కిడ్నాప్ చేయడం, నిర్బధించడం వంటివి కూడా ఉగ్రవాద చర్యలుగా పరిగణించబడుతాయి.

**అత్యాచారానికి మరణశిక్ష..**

చిన్నారులపై తరుచూ అత్యాచారాలు జరగుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. భారత ప్రభుత్వం ఇలాంటి విషయాల్లో కఠిన నిర్ణయాలు తీసుకునేలా చట్టాలు రూపొందించింది. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారికి గరిష్ఠంగా మరణశిక్ష విధించేలా చట్టాల్లో నిబంధనలు ఉన్నాయి. మైనర్లను కొనడం అమ్మడం నేరమే. మహిళలు చిన్నారులపై జరిగే నేరాలకు సంబంధించి కొత్త చట్టాల్లో ప్రత్యేక అధ్యాయాన్ని కేటాయించారు. మహిళలు, బాలికలను పెండ్లి చేసుకుంటానని చెప్పి లైంగిక దోపిడీకి పాల్పడితే గరిష్ఠంగా పదేండ్లు శిక్ష విధించడానికి చట్టాలు రూపొందించబడ్డాయి.

అత్యాచార బాధాతురాలి నివేదికను ఆమె సంరక్షకులు, బంధువుల సమక్షంలో మహిళా పోలీస్ అధికారి నమోదు చేయాల్సి ఉంటుంది. ఏడు రోజుల్లో బాధితురాలి వైద్య నివేదిక ఇవ్వాలి.

## సదువుకోవాలన్నా.. సారొళ్లు లేకపాయే..

(మొదటి పేజీ తరువాయి)

సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేకపోవడంతో పదిపరీక్షల్లో85% మాత్రమే ఉత్తీర్ణత సాధించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 9వ తరగతిలో పదవ తరగతి విద్యార్థులు పాఠాలు చెబుతున్నారని పాఠశాల విద్యార్థులు తెలుపుతున్నారు. ఇప్పటివరకు పాఠశాలకు ఉపాధ్యాయులు రాకపోవడంతో తరగతుల్లోని విద్యార్థులు పాఠశాలకు రాకుండా వ్యవసాయ పనుల్లోకి వెళ్తున్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యాబోధన కుంటుపడుతున్నది. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పాఠశాల జిహెచ్ఎం రవిపాల్ తెలిపారు. పద్యాలు ఆయా పాఠశాలలకు ఉపాధ్యాయులు రావాలంటే డీఎస్సీ పరీక్షలు పూర్తి కావాల్సిందేనని పలువురు తెలుపుతున్నారు. సర్కారు చదువుపై ప్రభుత్వం చిన్నచూపు తగదని వెంటనే ఉపాధ్యాయులను పాఠశాలలో చేరేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎమర్జెన్సీపై రాజకీయం సరికాదు..

**ఇందిరాగాంధీ హయాంలో పేదల సంక్షేమం**

**సంవిదాన్ హత్య దివస్‌గా గెజిట్ తీసుకురావడం సరికాదు**

**టిపిసిసి ఉపాధ్యక్షులు, టీజీఎంఎఫ్‌సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్**



సమావేశంలో మాట్లాడుతున్న ఒబేదుల్లా కొత్వాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 14 ప్రభాతవార్త :** మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ తన హయాంలో పేద ప్రజల సంక్షేమానికి ఎంతో పాటు పడ్డారని టిపిసిసి ఉపాధ్యక్షులు, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాజభరణలు రద్దు చేసి బ్యాంకులను జాతీయం చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఇందిరాగాంధికే దక్కుతుందన్నారు. ఇందిరాగాంధీ పేదలకు చేస్తున్న మేలును జీర్ణించుకోలేని అప్పటి పెట్టుబడిదారులు, రాజులు కుట్రపూరితంగా వ్యవహరించి ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూశారని, అందువల్ల తప్పని పరిస్థితుల్లో ఎమర్జెన్సీ విధించినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ పట్ల అపోహాలు ఉన్నప్పటికీ తర్వాత ప్రజలకు అర్థమైందని, రెండేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీ భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. కాని 1975లో ఎమర్జెన్సీని ఇప్పటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సంవిదాన్ హత్య దివస్‌గా గజిటెడ్ తీసుకురావడం సరికాదని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా గజిట్‌ను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలోని ఇండియా కూటమి పట్ల దేశవ్యాప్తంగా ప్రజల్లో వస్తున్న మద్దతును తట్టుకోలేక బిజెపి ప్రభుత్వం ఎమర్జెన్సీని ముందుకు తెస్తున్నదని ఆరోపించారు. ప్రజల మధ్య వైషమ్యాలు తీసుకొస్తూ స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నదని దుయ్యబట్టారు. రాజ్యాంగానికి తూర్పు పొడుస్తున్న మీరు రాజ్యాంగం గురించి మాట్లాడుతుండడం హాస్యాస్పదమని అన్నారు. బిజెపి విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు బెక్కరి అనిత, లింగంనాయక్, అజ్మత్ అలీ, అవేజ్ అహ్మద్, నాగరాజు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలు



**వెల్దండ, జులై 14 ప్రభాతవార్త:** డాక్టర్ ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలను మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాల యంలో మల్లురవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈసందర్భంగా మల్లురవి పేరిట కేక్‌ను కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్,మాజీ సర్పంచ్ యెన్నం భూప తిరెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు సందీప్‌రెడ్డి,నాయకులు మట్టవెంకటయ్యగౌడ్,కొయ్యల్ల పుల్లయ్య,నారాయణ,మట్టనాగేష్‌గౌడ్,ఎర్ర శ్రీను ముదిరాజ్, రషీద్, కిష్టాలు, రమేష్, జంగయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## రూ.20లక్షల విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి



**వెల్దండ, జులై 14 ప్రభాతవార్త:** తిరుపతి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ రెడ్డి భవన్ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి రూ.20లక్షల చెక్కును విరాళ రూపంలో నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో నిర్మించనున్న రెడ్డి భవన నిర్మాణానికి తన వంతు విరాళంగా అందిస్తున్నట్లు తెలిపారు. దేవాలయానికి వెళ్లే భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రూ.20లక్షల విరాళం అందించిన యెన్నం భూపతిరెడ్డిని నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ రెడ్డి భవన్ నాయకులు బొబ్బిలి దామోదర్‌రెడ్డి, మురళికృష్ణరెడ్డి, పర్వతాల్‌రెడ్డి, గున్న సంజీవరెడ్డి, శిశుపాల్‌రెడ్డి, రాజారెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎంపీ మల్లురవిని కలిసిన మాజీ కౌన్సిలర్‌లు



**గద్వాల ప్రతినిధి జులై 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు, పీసీసీ ఉపాధ్యక్షులు డా.మల్లురవి జన్మదినం సందర్భంగా ఆయనకు గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్స్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇశాక్, పులిపాటి వెంకటేశ్‌లు హైదరాబాదులో డా.మల్లురవిని సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

